# Guest Lecture on

# **"Consumer Awareness"**

## 28th December, 2019

## Organized by: Consumer Club





**Resource Person Sri M. V. Krishna Rao, Convenor, Viniyogadarula Marghadarsaka Samithi addressing the gathering**

**Staff & Students at the Programme**







**Interactive Session**


**Interactive Session**
















**Felicitation to Sri M. V. Srnivasa Rao by Principal Dr. V. Narayana , Dr. K. Siva Prakasa Rao, Head, Dept. of Commerce, Sri E. Vara Prasad, Vice – Principal and Sri Vijayababu Tekkem**

**Vote of thanks by Sri Vijayababu Tekkem**

# KBN COLLEGE CONSUMER CLUB

**28th DECEMBER, 2019** : **Guest Lecture on "Consumer Awareness"**
**(In view of National Consumer Day)**

**RESOURCE PERSON** : Sri M. V. KRISHNA RAO
CONVENOR,
VINIYOGADARULA MARGHADARSAKA SAMITHI,
PATAMATA, VIJAYAWADA-520 010.

On the occasion of National Consumer Day, Consumer Awareness Lecture was organised on 28th December, 2019. Sri M. V. Srinivasa Rao, Convenor, Viniyogadarula Marghadarsaka Samithi, Patamata, Vijayawada, gave a Guest Lecture to all B. Com Final year students on consumer awareness. The journey of the Consumer Protection Act and The National Consumer Day and its importance is explained to students. The Consumer Dispute Redressal mechanism set up under the COPRA and its functioning is also explained to the students. The Jurisdictions of various Consumer Commissions, the procedure to file a Complaint in appropriate Consumer Forum, and the Redressal procedure is clearly explained to the students. In an interactive session various doubts that are raised by the students and staff are cleared by the session in charge. Principal Dr. V. Narayana Rao explained the importance of the Day and the importance of Consumer in this business world. On this occasion a Booklet and Pamphlet on "Consumer Rights and Duties" are freely distributed to all the students from the side of Viniyogadarula Marghadarsaka Samithi, Patamata, Vijayawada. Vice – Principal Sri E. Vara Prasad and Head of the Department of Commerce & Management Dr. K. Sivaprakasa Rao, Sri Vijayababu Tekkem, Convenor, Consumer Club are present at the programme.

*******

# అవగాహనతోనే వినియోగదారులకు భద్రత

విజయవాడ పశ్చిమ, డిసెంబర్ 28: వినియోగదారులు అవగాహనతో ఉన్నప్పుడు వారి సొమ్ముకు భద్రత లభిస్తుందని వినియోగదారుల మార్గదర్శక సమితి కన్వీనర్ మాతంశెట్టి వెంకట కృష్ణారావు అన్నారు. కాకరపర్తి భావనారాయణ కళాశాల కన్స్యూమర్స్ క్లబ్ ఆధ్వర్యంలో వినియోగదారుల హక్కులపై అవగాహన కార్యక్రమాన్ని శనివారం సాయంత్రం కళాశాల సెమినార్ హాల్‌లో నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన మాతంశెట్టి వెంకట కృష్ణారావు మాట్లాడుతూ వినియోగదారులకు చట్టం అనేక హక్కులను కల్పించిందన్నారు. ఉత్పత్తిదారుల వివిధ ప్రకటనలు, ఇతర మార్గాల్లో వినియోగదారులను ఆకర్షించి వారి ఉత్పత్తులను విక్రయిస్తుంటారన్నారు. ఈ క్రమంలో వినియోగదారులకు ఆయా వస్తువుల నాణ్యత ఇతర అంశాల్లో నష్టం కలిగితే దాని నుంచి న్యాయం జరిగే విధంగా చూడటానికి వినియోగదారుల చట్టంలో అనేక అంశాలు పొందుపరచబడ్డాయన్నారు. సభకు అధ్యక్షత వహించిన కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ వీ నారాయణరావు మాట్లాడుతూ వినియోగదారుల హక్కులపై ప్రచారం జరుగుతున్నా మోసాలు జరుగుతునే ఉన్నాయన్నారు. కార్యక్రమాన్ని క్లబ్ కన్వీనర్ టీ విజయబాబు నిర్వహించగా వైస్ ప్రిన్సిపాల్ ఈ వరప్రసాద్, అధ్యాపకులు డాక్టర్ కే ప్రకాష్ తదితరులు పాల్గొన్నారు.





సెమినార్‌లో మాట్లాడుతున్న మాతం శెట్టి

# అవగాహనతో మోసాల నివారణ



మాట్లాడుతున్న మాతంశెట్టి వెంకటకృష్ణారావు



సమావేశానికి హాజరైన విద్యార్థులు

**వన్‌టౌన్:** వినియోగదారులు అవగాహన కలిగి ఉన్నప్పుడే ఉత్పత్తిదారుల మోసాలకు అడ్డుకట్ట వేయవచ్చని వినియోగదారుల మార్గదర్శక సమితి కన్వీనర్ మాతంశెట్టి వెంకటకృష్ణారావు అన్నారు. కేబీఎన్ కళాశాల కన్స్యూమర్స్ క్లబ్ ఆధ్వర్యంలో వినియోగదారుల హక్కులపై శనివారం కళాశాల సెమినార్ హాల్‌లో అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా కృష్ణారావు మాట్లాడుతూ వినియోగదారులు తాము కొనుగోలు చేసిన వస్తువుల నాణ్యత, ఇతర అంశాల్లో నష్టం కలిగితే దాని నుంచి న్యాయం జరిగే విధంగా చూడటానికి వినియోగదారుల చట్టం ఉందన్నారు. వినియోగదారులకు చట్టం అనేక హక్కులు కల్పించిందని చెప్పారు. ఉత్పత్తిదారుల వివిధ ప్రక్రటనలు, ఇతర మార్గాల్లో వినియోగదారులను ఆకర్షించి వారి ఉత్పత్తులను విక్రయిస్తుంటారన్నారు. వాటికి సంబంధించిన వివరాలు తెలుసుకోవాలని సూచించారు. విద్యార్థులు వీటిపై అవగాహన కలిగి ఉంటే చుట్టూ ఉన్న సమాజాన్ని జాగృతం చేయవచ్చని వివరించారు. కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ వీ నారాయణరావు మాట్లాడుతూ వినియోగదారుల హక్కులపై ప్రచారం జరుగుతున్నా మోసాలు జరుగుతూనే ఉన్నాయన్నారు. దీంతో వినియోగదారులు ఆర్థికంగానే కాకుండా ఆరోగ్య పరంగా కూడా నష్టపోతున్నారని తెలిపారు. కార్యక్రమాన్ని క్లబ్ కన్వీనర్ టీ విజయబాబు నిర్వహించగా వైస్ ప్రిన్సిపాల్ ఈ వరప్రసాద్, అధ్యాపకుడు డాక్టర్ కే ప్రకాష్ తదితరులు పాల్గొన్నారు.

సాక్షి అమరావతి
Sun, 29 December 2019
https://epaper.sakshi.com/c/47434992